# విత్తన గుళికల తయారీపై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం

**- ఎల్‌నీనో పరిస్థితులను విత్తన గుళికల ద్వారా సమర్థవంతంగా ఎదుర్కొందాం**



విత్తన గులికలను తయారు చేస్తున్న దానిపై అవగావాన కల్పిస్తున్న దృశ్యం

అగళి, జూన్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ తక్కువ వర్షపాతంలో రైతు సోదరులు పంటలను సాగు చేసుకుని ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ (పియం డియస్) పద్ధతి ద్వారా గ్రామాలలోని రైతులందరూ తమ పొలాలలో 30 రకాల విత్తనాలను (ప్రధాన పంటలు ఆముదం, కంది, అనుములు, సజ్జ, పెసలు, గోరుచిక్కుడు, అలాగే జీవవైవిద్య పంటలుగా తీగజాతి, ఆకుకూరలు, కూరగాయలు, దుంప జాతి పంటలు) సాగు చేసుకోవడం ద్వారా భూమి పచ్చదనంతో కప్పి ఉంచడంతో భూమిలోని తేమశాతం తగ్గకుండా ఉండి సాధారణ దిగుబడి రావడానికి అవకాశం ఉంటుందని, గ్రామాలలోని బీడు భూములలో ఈ 30 రకాల విత్తనాలను విత్తన గులికలుగా మార్చి చల్లుకోవడం వల్ల అత్యల్ప వర్షపాతంలో కూడా ఈ విత్తనాలు మొలకెత్తి భూమిని ఎండ తగలకుండా కప్పి ఉంచి సాధారణ దిగుబడితో రైతులకు ఆదాయాన్ని చేకూర్చే అవకాశం ఉందని ఈ విత్తనాలను ద్రవ జీవామృతంతో విత్తన శుద్ధి చేసి ఘనజీవామృతము, బంకమన్ను, బూడిద లను కలపడం వల్ల విత్తన గుళికలు తయారవుతాయని కాబట్టి రైతులందరూ ఈ విత్తన గుళికలను తమ బీడు పొలాలలో వేసుకొని సాగు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడానికి అవకాశం ఉంది కాబట్టి రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికార నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మండల అభివృద్ధి అధికారి గంగాధర్, డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు, జడ్పీటీసీ ఉమేష్, సింగల్ విండో డైరెక్టర్ శివప్ప, శివన్న, రాజన్న ఇతర నాయకులు వ్యవసాయ సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పశు సంవర్ధక, వెలుగు సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సాగుతో భూమి సారవంతం సాధ్యమే...!..

**పీఎండీఎస్ విత్తనాల విత్తకం ప్రదర్శన....**

**గొట్లూరులో రైతు పొలంలో ఒక ఎకరాలో డెమో నిర్వహణ**




చిరు ధాన్య నమూనాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ధర్మవరం రూరల్ జూన్ 19 ప్రభాతవార్త

రసాయనిక ఎరువులు ఎక్కువగా వినియోగించుకోవడం వల్ల భూసారం బెట్ట బారి దిగుబడి తగ్గే అవకాశం ఉంది. కావున ప్రకృతి సిద్ధంగా దొరికే వాటితో జీవామృతం సాగు చేసుకోవడం వల్ల రైతన్నకు పెట్టుబడులు తగ్గడమే కాకుండా భూసారం కూడా పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ ఉప సంచాలకులు లక్ష్మానాయక్, రైతులకు సూచించారు. శుక్రవారం ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో పెల్లిటైజ్డ్ పీఎండీఎస్ విత్తనాల విత్తకం ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీటీ అండ్ ఐఒ, డీపీఎం లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారి హాజరై రైతులకు పీఎండీఎస్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు పోతులయ్య పొలంలో ఒక ఎకరా విస్తీర్ణంలో పెల్లిటైజ్డ్ పీఎండీఎస్ విత్తనాల విత్తకం డెమో నిర్వహించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు పీఎండీఎస్ విధానం సమర్థవంతమైన ప్రత్యామ్నాయమని అధికారులు వివరించారు. తక్కువ వర్షపాతం పరిస్థితుల్లోనూ పంటల స్థిరత్వం, జీవ వైవిధ్య పరిరక్షణకు ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు. 25 రకాల జీవ వైవిధ్య విత్తనాలతో సాగు నమూనాలో భాగంగా ఆముదం, అనుములు, కందులు, సజ్జలు, అలసందలు, గోరుచిక్కుడు తదితర ప్రధాన పంటలతో పాటు 25 రకాల జీవ వైవిధ్య విత్తనాలను వినియోగించారు. విత్తనాలకు బీజామృతంతో శుద్ధి నిర్వహించి, బంకమట్టి, ఘన జీవామృతం, బూడిదతో పెల్లిటైజేషన్ చేసి విత్తన గుళికల రూపంలో పొలంలో విత్తారు. పీఎండీఎస్ విధానం ద్వారా నేల సారవంతత పెరగడం, విత్తనాల మొలక శాతం మెరుగుపడడం, ప్రకృతి ఆధారిత వ్యవసాయానికి ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముస్తఫా, ఏఓ, ఏఈఓలు, ఆర్ఎస్‌కే సిబ్బంది, ఎఫ్ఎంటీ అండ్ డీటిటి ఆదినారాయణ, ఎఫ్ఎంటీ ఉగ్రనరసింహులు, ఎల్3 పక్కిరప్ప, టీఐసీఆర్‌పీలు నాగరత్న, అనిత, మమత, రైతులు, ధర్మవరం డివిజన్ ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# శుద్ధ పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం

అమరాపురం జూన్ 19 ప్రభాతవార్త



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఉన్న ఎంజేఎం ప్రైవేట్ పాఠశాల యందు శుక్రవారం శుద్ధ పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వనమాల ప్రశాంత్ జైన్, పాఠశాల ప్రిన్సిపాల్ సల్మాన్, పాఠశాల కమిటీ సభ్యులు పద్మిని పద్మరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు మదన్ కుమార్ జైన్, సన్మతి కుమార్ జైన్‌ల ఆధ్వర్యంలో హోమాధి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నూతన పాఠశాల భవనాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కనగానపల్లి జూన్ 19 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బిల్లే ముత్యాలు.

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి నందు శుక్రవారం కాంగ్రెస్ మండల కన్వీనర్ బిల్లే ముత్యాలు ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. బిల్లే ముత్యాలు మాట్లాడుతూ బిజెపి, టిడిపి పార్టీలు కేంద్రం, రాష్ట్ర ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కి రైతులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ఈ దేశం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సికేపల్లి మండల కన్వీనర్ రాధాకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నాయకులు యనముల ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోక్సో ఉమెన్ శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన..

**అఘాయిత్యాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించం అడిషనల్ ఎస్పీ అంకిత్ సురాన**




మహిళలు బాల బాలికలు భద్రతపై అవగాహన కల్పిస్తున్న అడిషనల్ ఎస్పీ అంకిత్ సురాన

కొత్తచెరువు జూన్ 19 ప్రభాతవార్త

ప్రతి ఒక్క విద్యార్థికి కంప్యూటర్ మొబైల్ పరిజ్ఞానం ఉండాలి అయితే వాటిని వారి విద్య అభ్యున్నతికి తోడ్పడే విధంగా ఉండాలి నేటి కంప్యూటర్ యుగంలో సైబర్ క్రైమ్ పైన అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అడిషనల్ ఎస్పీ అంకిత్ సురాన సూచించారు శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు శ్రీ సత్య సాయి ప్రభుత్వ కళాశాల నందు విద్యార్థినులకు మహిళలు మరియు బాలబాలికల భద్రతపై అవగాహన సదస్సు ను కొత్తచెరువు సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి పుట్టపర్తి అడిషనల్ ఎస్పీ అంకిత్ సూరన డి ఐ ఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ ప్రిన్సిపాల్ జ్యోతిర్లత ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అంకిత్ సూరన మాట్లాడుతూ పో క్సో ఉమెన్ శక్తి యాప్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు మనకి తెలియని వ్యక్తి నుంచి మొబైల్ కి ఓటీపీ వచ్చిన అమోంట్ షేర్ చేసిన వాటి పైన అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు విద్యార్థులు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లో గుర్తు తెలియని వ్యక్తులతో చాటింగ్ ఫోటో షేర్ చేయడం వంటి వాటిలో విద్యార్థులను అప్రమత్తంగా ఉండాలన్నారు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాలలో కానీ వారి ఇచ్చేతినుబండారాలు గాని తినకూడదని సూచించారు మహిళలకు బాల బాలికలకు హత్యాయత్నం జరిగే సందర్భాలలో పోలీస్ లకు సమాచారం ఇవ్వాలన్నారు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వ్యక్తుల ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అన్నారు మహిళల పై వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు బాల్యవివాహాల వల్ల ఏర్పడే అర్థాలు గురించి వివరించారు మహిళా చట్టాలు భద్రతా చట్టాలపై అవగాహన కల్పించారు బాలికలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి కోసం క్రమశిక్షణతో పట్టుదలతో సాధించి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.



మహిళల భద్రత పై అవగాహన కి హాజరైన విద్యార్థులు

# కొలువుదీరిన కాశీంస్వామి

బత్తలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త



బత్తలపల్లిలో కొలువుదీరిన కాశీంస్వామి

జిల్లాలో గూగూడు తరువాత అంతటి స్థాయిలో మొహరం వేడుకలను జరుపుకునే బత్తలపల్లి కాశీం స్వామిని. కొలువుదీరారు. శుక్రవారం ముజావర్లు ట్రైలర్ రియాజ్, మాభాషా, నూరుల్లా, భాశీంవలిలు కాశీం స్వామి చావిడిలో ఫాతెహా చేశారు. గురువారం అర్ధరాత్రి కొలువుదీర్చారు. శుక్రవారం నిత్యపూజ నివేధన నిర్వహించారు9. అదేవిధంగా మండలంలోని గంటాపురం. వేల్పుమడుగు, ముష్టూరు, మాల్యవంతం. యర్రాయపల్లి, లింగారెడ్డిపల్లి, సంజీవపురం, అనంతసాగరం తదితర గ్రామాల్లో మొహరం వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. మొహర్రం వేడుకలు నిర్వహించే గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# పుస్తకాలు, దుస్తుల పేరుతో ప్రైవేట్ స్కూళ్ల దోపిడి అరికట్టాలి...!

**కలెక్టర్ కు వినతి పత్రం అందించిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు.**

ధర్మవరం, జూన్ 19, ప్రభాతవార్త



కలెక్టర్‌కు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలఫీజుల దోపిడి గురించి విన్నవిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

పట్టణంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యజమానులు పుస్తకాలు, దుస్తుల పేరుతో దోపిడీ చేస్తున్నారని వాటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ వెంకి యాదవ్, నాయకులుమల్లి, రాజేశ్, కార్తీక్లలు విన్నవించారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయ సమావేశపు భవనంలో నిర్వహించిన ప్రజాపరిష్కార వేదికలో కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు, పుస్తకాలు, దుస్తుల పేరుతో వేలకువేలు దండుకుంటున్నారని వాటిని అరికట్టి ధరలు నామమాత్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా విద్యాసంస్థలలో డిగ్రీ, ఇంటర్ పూర్తి చేసిన ఉపాధ్యాయులను పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు.

# అనారోగ్యంతో టెక్నికల్ అసిస్టెంట్ మృతి

అమరాపురం జూన్ 19 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న దృశ్యం

అమరాపురం మండలంలో హేమావతి బసవనపల్లి ఆలదపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నటువంటి సుకూర్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక కాయనికి అమరాపురం ఎంపీడీవో రామారావు, ఏపీవో శివన్న, పరిపాలన అధికారి విశ్వేశ్వర ఆరాధ్య, జడ్పిటిసి స్వారక్క నరసింహమర్తి, ఉపాధి హామీ పథకం టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయన భౌతిక కాయానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. గుడిబండ మండలం సంకరగల్లు గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమరాపురం మండలంలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూఅందరితో సుపరిచితులు సుకూర్ మరణించడం ద్వారా అతని సన్నిహితులు శోకసముద్రంలో మునిగారు.

# నేడు వి.కొత్తకోటకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**-అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమం, మెగా చెక్ ఆవిష్కరణ**

**-రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ కానున్న రూ.32.96 కోట్లు**

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమం శనివారం ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం వి.కొత్తకోట గ్రామంలో జరుగనుండగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. మధ్యాన్న 2.30 గంటల నుండి సభా కార్యక్రమం జరుగుతుందని చివరన మెగా చెక్కును ఆవిష్కరించి మంత్రి రైతులకు అందజేస్తారన్నారు. అన్నదాత సుఖీభవ కింద మోదటి విడతగా 2026-27కుగాను, పీఎం కిసాన్ 23వ విడత కింద ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతుల బ్యాంకు ఖాతాల్లోకి శనివారం మధ్యాన్నం 32.96 కోట్ల రూపాయలు నిధులు జమ అవుతాయన్నారు. నియోజకర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప మండలాలకు చెందిన 47,680 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద 23.84 కోట్ల రూపాయలు, పీఎం కిసాన్ కింద 45,615 మంది రైతులకు 9.12 కోట్ల రూపాయలు నిధులు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. వి.కొత్తకోట గ్రామంలో జరిగే కార్యక్రమానికి రైతులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏడీఏ కోరారు.

# నెలరోజుల్లో ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..!

**-ఈనెల 7న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రైతు బోయ హనుమంతు మృతి -కిడ్నీ సంబంధ సమస్యతో గత నెల 18న వదిన, ఈనెల 5న తల్లి మరణాలు -ఆమిద్యాలలో సన్నకారు రైతు కుటుంబంలో వరుస విషాద ఘటనలు**



రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన బోయ హనుమంతు (ఫైల్‌పోటో), మే 18న అనారోగ్యంతో మృతి చెందిన వదిన సుంకమ్మ, ఈనెల 5వ తేదీన మృతి చెందిన తల్లి ఎర్రమ్మ

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఒకే కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు ఒకరి తరువాత ఒకరు వివిధ కారణాలతో నెల రోజుల్లో మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈనెల 7వ తేదీన గ్రామవద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గ్రామానికి చెందిన సన్నకారు రైతు బోయ హనుమంతు (42) శుక్రవారం తెల్లవారుజామున అనంతపురంలోని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో మెదడులో నరాలు చిట్లిపోయి కోమాలోకి వెళ్లిన ఆయన 12 రోజులపాటు మృత్యువుతో పోరాడిన చివరికి తుదిశ్వాస విడిచారు. అతనికి భార్య పార్వతి, 14 సంవత్సరాల వయసుగల కుమార్తె అనీత, 12 సంవత్సరాల వయసుగల కుమారుడు అనీల్ ఉన్నారు. ఇదిలా ఉంటే బోయ హనుమంతు అన్న రామన్న భార్య 65 సంవత్సరాల వయసుగల సుంకమ్మ (వదిన) గత నెల 18వ తేదీన కిడ్నీ సంబంధ సమస్యతో మృతి చెందింది. ఈనెల 5వ తేదీన ఆయన తల్లి 95 సంవత్సరాల వయసుగల ఎర్రమ్మ వయసు రిత్యా వచ్చే సమస్యలతో కన్నుమూశారు. ఇలా ఒకరి తరువాత మరొకరు కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడటంతో ఆ కుటుంబంతోపాటు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదల..

**జిల్లాలో ఉత్తీర్ణత 72.33 శాతం. డీఈవో జి కృష్ణ ప్ప**

కొత్తచెరువు జూన్ 19 ప్రభాతవార్త.

పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు గత నెల మే 25వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించారు వాటికి సంబంధించిన పరీక్షా ఫలితాలను మే 19 శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు విడుదల చేశారు సత్యసాయి జిల్లాలో మొత్తం 43 84 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా వారిలో 31 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 72. 33 గా నమోదయిందని డిఇఓ జి కృష్ణప్ప తెలిపారు జిల్లాలో బాలురు 27 51 మంది విద్యార్థులు పరీక్షలో రాయగా వారిలో 18 99 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 69.03 నమోదయింది అలాగే జిల్లాలో 16 33 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో 12 72 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 77. 89 గా నమోదయింది పరీక్ష ఫలితాల్లో సత్యసాయి జిల్లా 72. 33 శాతము ఉత్తీర్ణత సాధించింది అలాగే ఓపెన్ స్కూల్ కి జిల్లాలో 299 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా 198 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 66.22 గా నమోదు కాబట్టి నది అలాగే ఇంటర్మీడియట్ 684 మంది పరీక్ష రాయిగా 489 మంది విద్యార్థులు పాసయ్యారు ఉత్తీర్ణత శాతం 71.49 గా నమోదైనది ఆసక్తి కలిగిన విద్యార్థులు రీకౌంటింగ్ కొరకు 500రూపాయలును, రీ వెరిఫికేషన్ కొరకు 1000 రూపాయలును సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాగిన్ లో చెల్లించాలి రీ కౌంటింగ్ , రీ వెరిఫికేషన్ కొరకు జూన్ 20 నుంచి 26వ తేదీ లోపు ఫీజు చెల్లించాలనీ డీఈవో తెలిపారు.

# వాతావరణ మార్పులు ఏల్ నినో పరిస్థితులను తట్టుకొని రైతులకు స్థిరమైన దిగుబడి

**- పెల్లిటైజ్డ్ పిఎండిఎస్ విత్తన సాగు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

చెన్నేకొత్తపల్లి, జూన్ 19 ప్రభాతవార్త



వాతావరణ మార్పులు, ఎల్‌నినో పరిస్థితులను తట్టుకుని రైతులు స్థిరమైన దిగుబడులు సాధించడాని పెల్లిటైజ్డ్ పిఎండిఎస్ (ప్రి-మాన్‌సూన్ డ్రిగ్రీ షోవింగ్) మోడల్ ఒక అద్భుతమైన పరిష్కారమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండలం, బసంపల్లి గ్రామంలోని రైతు సి.శ్రీనివాసులు, 5 ఎకరాల పొలంలో నిర్వహించిన పెల్లిటైజ్డ్ పిఎండిఎస్ సోయింగ్ డెమో (సాగు ప్రదర్శన) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిటి అండ్ డిపిఎం లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని, విత్తన గుళికలను తయారు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వర్షాభావ పరిస్థితుల్లోనూ ఈ వినూత్న పద్ధతి ద్వారా విత్తనాలు మొలకెత్తి, పంటలు చేతికి వస్తాయని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఆముదం, అనుములు, కందులు, సజ్జలు, అలసందలు, గోరుచిక్కుడు వంటి ప్రధాన పంటలతో పాటు దాదాపు 25 రకాల బయోడైవర్సిటీ విత్తనాలను ఉపయోగించారు. ముందుగా విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేశారు. శుద్ధి చేసిన విత్తనాలకు బంకమట్టి, ఘన జీవామృతం, అలాగే బూడిదను కలిపి విత్తన గుళికలుగా తయారు చేశారు. ఈ విధంగా సిద్ధం చేసిన విత్తన గుళికలను ఘన జీవామృతంతో కలిపి పొలంలో విత్తడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నారాయణ నాయక్, ఎడిఎ లక్ష్మానాయక్, ఎఓ మురళీ, తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపిడిఓ బాలకృష్ణుడు స్థానిక ఆర్ఎస్‌కె సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ చెన్నేకొత్తపల్లి, బత్తలపల్లి మండలాల సిబ్బంది పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

విత్తనాలను తయారు చేస్తున్న కలెక్టర్ తదితరుల దృశ్యాలు



# మొహారం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన**

కనగానపల్లి జూన్ 19 ప్రభాతవార్త



గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ జిల్లా ఎస్పీ అంకిత సురాన

రాబోయే మొహరం వేడుకలను గ్రామ ప్రజలందరూ ఐక్యత, సామరస్య భావాలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన సూచించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని తూముచెర్ల, భానుకోట గ్రామాలను అడిషనల్ ఎస్పీ సందర్శించి, మత పెద్దలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, మొహరం వేడుకలను పరస్పర సహకారం, సోదరభావంతో నిర్వహించుకోవాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వేడుకల సందర్భంగా ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, జిల్లా పోలీసు శాఖ తరఫున అన్ని అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. మొహరం వేడుకలు శాంతియుతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామగిరి సీఐ మహమ్మద్ అలీ, కనగానపల్లి, సికె పల్లి, రామగిరి ఎస్సైలు రిజ్వాన్, సత్యనారాయణ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ నీటితో సాగయ్యే పంటలే సాగు చేద్దాం

**- గోరంట్ల మండల పల్లెల్లో సీడ్ బాల్ సాగు విధానంపై రైతులకు అవగాహన - బూదిలివాండ్లపల్లి రైతు భాస్కర్‌రెడ్డి పొలంలో...సీడ్ ఫెలటైజేషన్ డెమో - పాల్గొన్న జిల్లా పంచాయతీరాజ్ అధికారి సమత, ఏఓ శంకర్‌నాయక్**



సీడ్స్ బాల్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గోరంట్ల, జూన్ 19 ప్రభాతవార్త

గోరంట్ల మండలం మలసముద్రం రైతు సేవా కేంద్రం పరిధిలోని బూదిలివాండ్లపల్లి గ్రామంలో ఏపిసిఎన్ఎఫ్ వారి ఆధ్వర్యంలో సీడ్ ఫెలటైజేషన్‌పై శుక్రవారం డెమో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉంటుందని, ఈ తక్కువ వర్షపాతంలో రైతులు పంటలను సాగు చేసుకుని, ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో విత్తన గుళికల ద్వారా సాగు (సీడ్ ఫెలటైజేషన్) చేయాలని తెలిపారు. ఈ విత్తన గుళికల ద్వారా సాగు చేయడం వల్ల వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్నారు. ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా గ్రామాల్లోని రైతులు తమ పొలాల్లో 30 రకాల విత్తనాలను సాగు చేసుకోవడం ద్వారా భూమి పచ్చదనంతో కప్పి ఉంచడంతో భూమిలోని తేమశాతం తగ్గకుండా ఉండి సాధారణ దిగుబడి రావడానికి అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లోని బీడు భూముల్లో 30 రకాల విత్తనాలను (అందుబాటులో ఉన్న)విత్తన గుళికలుగా మార్చిచల్లుకోవడంవల్ల అత్యల్పవర్షపాతంలో కూడా ఈ విత్తనాలు మొలకెత్తి భూమికి ఎండ తగలకుండా కప్పి ఉంచి సాధారణ దిగుబడితో రైతులకు ఆదాయాన్ని చేకూర్చే అవకాశం ఉందన్నారు. ఈ 30 రకాల విత్తనాలను ద్రవ జీవామృతంతో విత్తనశుద్ధి చేసి, ఘనజీవామృతము, బంకమన్ను, బూడిదలను కలపడం వల్ల విత్తన గుళికలు తయారవుతాయ న్నారు. కావునా రైతులందరూ ఈ విత్తన గుళికలను తమ బీడు పొలాల్లో వేసుకొని సాగుచేసుకోవడంద్వారా అదనపుఆదాయాన్ని పొందడానికిఅవకాశం ఉంటుందన్నారు. కావునారైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంగురించి భాస్కర్‌రెడ్డిపొలంలో రైతులందరికీ సీడ్ ఫెలటైజేషన్ డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి సమత, ఏఓ శంకర్‌నాయక్, విఆర్ఓ, వెలుగు సీసీ, పంచాయతీ సెక్రెటరీ, బిఎస్‌ఏ, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పొలంలో విత్తనాలు జల్లుతున్న దృశ్యం

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

గుత్తి, జూన్ 19 ప్రభాతవార్త



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న దృశ్యం

పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించాలని ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు హరిప్రసాద్‌యాదవ్ సూచించారు. స్థానిక ఎంపిపి ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్‌వాడి కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు తాగునీరు అందించాలని, సమయపాలన పాటించాలని కోరారు. అనంతరం పలు సమస్యలపై ఎంఇఓ రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో రమేష్, షెక్షావలి, నీలకంఠ, భరత్ ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## 95,647 మంది ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

**-నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి వి.మల్లికార్జునరెడ్డి**



నియోజకర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వి.మల్లికార్జున రెడ్డి

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2027 ఇంటింటి సర్వేలో భాగంగా ఉరవకొండ-149 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో ఇప్పటివరకు మొత్తం 2,26,187 మంది ఓటర్లకుగాను 95,647 మంది ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారంలను బీఎల్వోలు బీఎల్ఏలతో కలిసి అందించడం జరిగిందని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి వి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఎని న్నికల ప్రధాన అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఈనెల 15వ తేదీ నుండి ఇంటింటి సర్వే ప్రారంభంకాగా జూలై 14 వరకు కొనసాగనుందన్నారు. నియోజకవర్గంలోని 260 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బీఎల్వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలతో కలిసి సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించి ఓటరు సమాచారం పూరించిన తరువాత ఓటరు ప్రస్తుత పాస్పోర్టు సైజ్ ఫోటోను అతికించి బీఎల్వోలు సేకరించి బీఎల్వోల యాప్లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం బీఎల్వోలు బీఎల్ఏలతో సమన్వయం చేసుకొని నిర్వహిస్తున్నారని వివరించారు.

## విత్తన గుళికల తయారీపై రైతులకు అవగాహన సదస్సు



రైతులకుఅవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమరాపురం జూన్ 19 ప్రభాతవార్త

అమరాపురం మండలం బంగారు పాళ్యం గ్రామంలో సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు దేవమ్మ పొలంలో మడకశిర డివిజన్ ఎం టి రమేష్ మరియు వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం విత్తన గుళికలు తయారీపై అవగాహన కార్యక్రమం తో పాటు పి ఎం డి ఎస్ గురించి డెమో చేసి రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, తహసిల్దార్ హనుమంతు, ఏపీ ఓ శివన్న తదితరులు పాల్గొన్నారు . వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల పంటల నేల తడి ఆరకుండా వాతావరణం ప్రభావం వలన జరిగే వాతావరణ మార్పులకు అనుగుణంగా ఈ పిఎండిఎస్ వలన రైతులకు పలు ప్రయోజనం కలుగుతుందని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే లాభాల గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి,మండల వ్యవసాయ విస్తరణ అధికారి అమర్నాథ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది రాఘవేంద్ర, విద్య, ఎఫ్ ఎం టి లు యు .ప్రసన్న, దేవీ రమ్మ, ఎల్ టు శివకుమార్, మరియు ఎల్ త్రీలు, ఐ సి ఆర్ పి లు మరియు టీ ఐ సి ఆర్ పి లు రైతులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు 100 శాతము ఉత్తీర్ణత..

**విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రెడ్డి బాలాజీ**



రెడ్డి బాలాజీ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి

కొత్తచెరువు జూన్ 19 ప్రభాతవార్త

గత నెలలో జరిగిన పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్షా ఫలితాలు శుక్రవారం వేలు బడ్డాయి ఈ ఫలితాల్లో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం నందు వసతి పొంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రెడ్డి బాలాజీ తెలిపారు సత్యసాయి జిల్లాలో మొత్తం 94 మంది రెగ్యులర్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయిగా వారిలో గత ఫలితాల్లో నే 83 మంది ఉత్తీర్ణత సాధించారు అయితే పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు 11 మంది విద్యార్థులు రాయగా 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలిపారు జిల్లాకలెక్టర్ ఏం శ్యాం ప్రసాద్ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పదో తరగతి విద్యార్థులకు ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హెచ్ డబ్ల్యు ఓ లు ట్యూటర్లు శిక్షణ ఇచ్చి ఉత్తమ ఫలితాలు సాధించడానికి తోడ్పడిందని సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రెడ్డి బాలాజీ తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులందరి నీ ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలు చిరస్మరణీయం

**- ఉరవకొండలో ఘనంగా ఫెర్రర్ 17వ వర్ధంతి**

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాలు

ఆర్డీటీ సంస్థ వ్యవస్థాపకులు, గొప్ప మానవతావాది ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. పట్టణంలోని ఆర్అండ్బీ అతిథిగృహం ఆవరణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, మరొక చోట ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఫెర్రర్ చిత్ర పటాలకు పూలమాలలువేసి పూజలుచేసి ఆయా సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నిత్యం కరువు కాటకాలను గురయ్యే అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థను స్థాపించి దశాబ్దాలపాటు పేద ఎస్సీ, ఎస్టీ, బగుడు బలహీనవర్గాలకు ఫెర్రర్ సేవలందించారన్నారు. ఆయన చూపిన బాటలో సేడు సంస్థ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. ఆర్డీటీ సంస్థ ద్వారా లక్షలాది కుటుంబాలు ప్రయోజనం పొంది స్థిరమైన జీవనోపాధులను సమకూర్చుకొని అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మీనుగ గోపాల్, తిప్పయ్య, జగదీష్, అబ్బాస్, ఆనందరాజు, కౌకుంట్ల రవి, చెన్నరాయుడు, మారెన్న, రామాంజినేయులు, గంగాధర్, వన్నూరుస్వామి, ఎర్రిస్వామి, నారాయణస్వామి, ఎర్రిస్వామి, ఆనంద్కుమార్, చంద్రశేఖర్, పోలేరి, సోనియా శీన, చంద్ర, రాముడు, రమేష్, సుంకన్న, శ్రీరాములు, ఓబయ్య, తిప్పేస్వామి, భీమాకృష్ణ, జాన్, పెన్నయ్య, సుంకన్న, మల్లయ్య, ఎంఆర్పీఎస్ నాయకులు రాజు, కౌకుంట్ల రవి, చెన్నప్ప, సురేష్, రామాంజినేయులు, మారెన్న, తదితరులు పాల్గొన్నారు.



విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు

## నవధాన్యాల సాగుతో భూసారం పరిరక్షణ



విత్తనసాగు గురించి తెలియజేస్తున్న ఏఓ ఓబిరెడ్డి, చిత్రంలో ఏపీఎం హరిప్రసాద్ తదితరులు

బత్తలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త

పిఎండిఎస్ సాగు వల్ల భూసారాన్ని పరిరక్షించవచ్చునని పలువురు అధికారులు సూచించారు. శుక్రవారం. మండలంలోని గంటాపురం గ్రామంలో నెట్టెం నాగేంద్రమ్మ పొలంలో పిఎండిఎస్ సాగును ఏపీ సీఎంఎఫ్ అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఓ ఓబిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్నివో ప్రభావం చూపే పరిస్థితులు ఉన్నాయని. వాటితో భయంకరమైన కరువు ఏర్పడుతుందన్నారు. కావున వాటిని ఎదుర్కొనడానికి ప్రతి రైతు ముందుకు వచ్చి భూ సంరక్షణ పంటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఉంటుందని వివరించారు. ప్రతి గ్రామంలో కూడా ఈ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ప్రతి రైతు ఒక ఎకరం పొలం అయినా కూడా పిఎండిఎస్ సాగు ఖచ్చితంగా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం హరిప్రసాద్, సీసీ శంకర్, ఏఈఓ శ్రీనివాసులు, వీఏఏ ఓబులమ్మ. ఏపీ సీఎన్ఎఫ్ మండల ఇన్చార్జ్ నరసింహులు, ఎల్3లు నాగేంద్రమ్మ, అశ్విని, అమృతరాణి, రాధమ్మ, అంబిక, ఘుకాంబిక, హరీష్, ఎంఎంఎల్ఎఫ్లు కుళ్లాయప్ప, వీరారెడ్డి. వెంకట్రామిరెడ్డి, రవీంద్రానాయుడు, కాశీ, హరిదాసు, రామకృష్ణ, రామాంజనేయులు, సువర్ణ సౌజన్యలం తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్ ఫెర్రర్ 17వ వర్ధంతి వేడుకలు



ఫెర్రర్ ఘాట్కు నివాళులర్పిస్తున్న ఆర్డిటి సిబ్బంది.

బత్తలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త

కరువు జిల్లాలో బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం నిస్వార్థ సేవకుడుగా మన్ననలు పొందిన ఆర్డీటి సేవా సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 17వ వర్ధంతి సందర్భంగా సంస్థ డైరెక్టర్లు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రమైన బత్తలపల్లి శుక్రవారం ఫాదర్ ఘాట్ను పుష్పాలతో అలంకరించారు. సంస్థలో పని చేస్తున్న వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం" వరకు ఘాట్ వద్ద నివాళులర్పించారు. పరులు కోసం నిస్వార్థ సేవలు అందిస్తున్న ఆలోచనలను ఆచరణలో చూపిన దయామయుడుగా కీర్తించారు. జిల్లాలో మూడు ఆధునాతన ఆసుపత్రులను నిర్మించి అన్ని వర్గాలకు వైద్యసేవలు అందించడం, జిల్లా కేంద్రంలో కుటుంబనియంత్రణ ఆసుపత్రి ఏర్పాటు, బత్తలపల్లిలో ఎయిడ్స్ రోగులకు ఆసుపత్రి ఏర్పాటు తదితర సమాచారంను ఘాట్కు విచ్చేసిన వారు ఆసక్తిగా తిలకించారు. మహిళలకు, మానసిక వికలాంగులకు, వికలాంగులకు తదితరులకు అన్నివిధాలా ఆదుకుంటున్నట్లు వివరించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. సంజీవపురం, సూర్యచంద్రాపురం, మాల్యవంతం, డి.చెర్లోపల్లి గ్రామాల్లోని ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నేఫెర్రర్, కుమార్తె యమున బత్తలపల్లిలోని పాదర్ ఫెర్రర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఘాట్ వద్దకు వచ్చిన పలువురు ఆప్యాయంగా పలకరించారు. ఆర్టీటి రీజనల్ డైరెక్టర్ హనుమంతప్ప, మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్కుమార్, మెయిన్టనెన్స్ మేనేజర్ హనుమంతరెడ్డి, ఎటిఎల్ నలపరెడ్డి, ఎస్టిఎల్ వెంకటేష్, వసంత, సీఓలు నాగరాజు, సీవీటీ కాటమయ్యతో పాటు ఆసుపత్రి సిబ్బంది. ఆర్టీటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పాదర్ విన్సెంట్. వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని ప్రతి ఇంటి ముంగిట 73600 టెంకాయ చెట్లను ఉచితంగా అందజేసి వాటిని నాటించారు. వాటిని సంరక్షించుకోవాలని అర్థిటి సిబ్బంది సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, కుటుంబంపై ఆరోపణలు చేస్తే సహించం

**-బోయల అభివృద్ధికి ఆ కుటుంబం ఎంతో తోడ్పాటు అందించింది**

**-విలేఖరుల సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గ వాల్మీకి బోయలు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి బోయలు

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త

గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఆయన కుటుంబం వాల్మీకి బోయలను అణగదొక్కుతోందని కొందరు అర్థం పర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని వారు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడితే సహించేది లేదని ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన వాల్మీకి బోయలు పాల్తూరు మాలింగ, భాస్కర్, రాంబాబు, రామక్రిష్ణ, సుధాకర్, బసవరాజు, సుంకన్న, వన్నూరుస్వామి, విజయ్, రాజప్ప, రవి, గోవిందు, శ్రీనివాసులు, ఎర్రిస్వామి తదితరులు మండిపడ్డారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్బీ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కుటుంబం కొనకొండ్లలో బీసీ బాలుర గురుకులానికి 6 ఎకరాల భూమిని ఉచితంగా ఇచ్చిందని, అక్కడ కమ్యూనిటీ ఆసుపత్రికి కూడా భూమి ఇచ్చిందని, కరువు కాటకాలు ఏర్పడిన సమయాల్లో పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ధాన్యం పంపిణీ చేసిందని వెనుకబడిన తరగతుల వారికి, బోయలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తోందన్నారు. అలాంటి దాతృత్వం, సేవా భావం కల్గిన వారిగురించి కొందరు ముసుగువేసుకున్న వాల్మీకి బోయలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వై.వెంకట్రామిరెడ్డి, ఆయన కుటుంబానికి బీసీలు, ప్రధానంగా బోయలు, ఎస్సీ, ఎస్టీలు ఎప్పుడూ తోడుగా ఉన్నారని ఇలాంటి కుట్రపూరిత మాటలతో వారిమధ్య విబేధాలు సృష్టించాలన్న ఆలోచన ఎవరికైనా ఉంటే దాన్ని మానుకోవాలన్నారు. వై.వెంకట్రామిరెడ్డి కుటుంబం ఏదోఒక్క నియోజకవర్గానికో పరిమితమైంది కాదని అనంతపురం, కర్నూల్ జిల్లాల్లో ఆకుటుంబానికి విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ఎవరో చెబితే మీడియా ముందుకొచ్చి అవాకులు, చవాకులు పేలితే బీసీ బోయలు చూస్తూ ఊరుకోరని తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఆదిగానిపల్లిలో 148 ఎస్ఐఆర్ సర్వే

కనేకల్లు జూన్ 19 ప్రభాతవార్త

కణేకల్ మండలంలోని ఆదిగానిపల్లి గ్రామంలో 148 ఎస్ ఐ ఆర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కె. ఉషారాణి పాల్గొని సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, ప్రజల సమస్యలపై అవగాహన పెంపు, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులపై సమాచార సేకరణ కోసం ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు. గ్రామప్రజలతో మమేకమై వారిఅభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలు సర్వే నిర్వహించారని చెప్పారు.

## గుత్తి ఆర్ఎస్లో చోరీలు

గుత్తి, జూన్ 19 ప్రభాతవార్త



చోరీ జరిగిన దుకాణాన్ని పోలీసులు పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ పట్టణంలో శుక్రవారం తెల్లవారుజామున చోరీలు జరిగాయి. సుబ్రహ్మణ్యం ట్రేడర్స్ బియ్యం దుకాణంలో గుర్తుతెలియని ఆగంతకులు షట్టర్ బద్దలు కొట్టి లోనికి చొరబడ్డారు. అక్కడ గల్లాపెట్టలో ఉన్న వెయ్యి రూపాయలలోపు చిల్లరను చోరీ చేశారు. అదేవిధంగా డాక్టర్ వసు సుధాకర్రెడ్డి క్లినిక్లో తాళాలు పగలగొట్టి లోనికి చొరబడ్డారు. అయితే అక్కడ ఎలాంటి చోరీ జరగలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనాస్థలాలను పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గుత్తిలో ఘనంగా ఫెర్రర్ వర్ధంతి వేడుకలు

గుత్తి, జూన్ 19 ప్రభాతవార్త



ఫెర్రర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శుక్రవారం బాలికల కళాశాల ప్రాంగణంలో ఆర్డీటి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పేదలకు గృహ నిర్మాణాలు, విద్యార్థులకు పాఠశాలల నిర్మాణం, రైతులకు వాటర్ షెడ్లు, విద్య, వైద్యం క్రీడా అభివృద్ధి తదితర అంశాల్లో ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, వెంకట కొండయ్య, రామదాసు, రాజుయాదవ్, మధుసూదన్రావు, అమర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ పిల్లలకు ఆట, పాటలతో ప్రదర్శన

**- పట్టణంలోని ఎస్సి కాలనీలో అంగన్వాడి పిలుస్తోంది**

**- కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి**

**- సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు**



సమావేశంలో పాల్గొన్న సిడిపిఓ

గోరంట్ల, జూన్ 19 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని ఎస్సి కాలనీ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి, సూపర్వైజర్ నాగరాణి హాజరయ్యారు. ఇందులో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకొన్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించి పిల్లలకు ప్రీ స్కూల్ పట్టాను సిడిపిఓ చేతుల మీదుగా అందచేశారు. అలాగూ 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లల తల్లులకు అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాల గురించి అవగాహన కల్పించి వారి పిల్లలను అంగన్వాడి కేంద్రానికి ఆహ్వానించారు. అంగన్వాడి, ప్రీ స్కూల్ పిల్లలతో అంగన్వాడి కేంద్రాల్లో నేర్పించే ఆట, పాటలు, కథలతో ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోందని వాటిని వినియోగించుకొని పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి తల్లులను కోరారు. అలాగే గోరంట్ల 5 అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లుల సమావేశంలో సిడిపిఓ పాల్గొని అంగన్వాడి కేంద్రంలో అందజేస్తున్న సరుకులు పంపిణీ గురించి, వాటి నాణ్యత గురించి తల్లులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. దీనిపై తల్లులు సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పలు అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని కృష్ణకుమారి, అంగన్వాడి కార్యకర్తలు మంజుల, నాగమణి పాల్గొన్నారు.

## హేమావతిలో యోగాపై శిక్షణ తరగతులు



యోగ కార్యక్రమ దృశ్యం

అమరాపురం జూన్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని హేమావతి గ్రామం నందు పవిత్ర పుణ్యక్షేత్రమైన సిద్దేశ్వర స్వామి దేవాలయ ఆవరణమునందు శుక్రవారం యోగ తరగతులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. యోగాంధ్ర 2026 కార్యక్రమంలో ఈవో ఆర్ డి ప్రసాద్ పరిపాలన అధికారి విశ్వేశ్వర దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు,గ్రామ కార్యదర్శి ఈరన్న, డాక్టర్ భార్గవ్, ఆయుష్ డాక్టర్ అనురాధ, హేమావతి,శివరం ప్రధానోపాధ్యాయులు లీలావతి ,రామ్మోహన్, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, టిడిపి నాయకులు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగా అభ్యాసం ద్వారా మనిషికి మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు యోగ అభ్యాసాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు, అంగన్వాడి, ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## 10th ఫలితాల్లో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో 100 శాతం ఉత్తీర్ణత

**- రాష్ట్రంలోనే మొదటి స్థానం - జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి రెడ్డి బాలాజీ**

పుట్టపర్తి, జూన్ 19, ప్రభాతవార్త

ఈ ఏడాది శ్రీ సత్యసాయి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో 100 ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ మరియు సాధికారత అధికారి రెడ్డి బాలాజీ తెలిపారు.పరీక్షలకు హాజరైన మొత్తం 94 మంది విద్యార్థులలో, రెగ్యులర్గా 83 మంది, సప్లిమెంటరీలో మిగిలిన 11 మంది ఉత్తీర్ణత సాధించడంతో 94 కు 94 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ఉమ్మడి జిల్లాల చరిత్రలోనే ఇలా 100 శాతం సాధించడం ఇదే మొదటిసారన్నారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హాస్టల్స్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, జిల్లా అధికారులతో పాటు స్వయంగా తానే హాస్టల్ నిద్ర చేస్తూ, వంద శాతం ఫలితాలు తేవాలని ఎప్పటికప్పుడు అందించిన సూచనలు, సలహాల వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ అద్భుత ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు, హెచ్ డబ్ల్యు ఓ లు, ట్యూటర్లు, విద్యార్థులను రెడ్డి బాలాజీ అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా అందరూ కష్టపడి 100 ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

## దాడి ఘటనలో గాయపడిన గొర్రెల కాపరులను పరామర్శించిన సామకోటి

పెనుకొండ జూన్ 19 ప్రభాతవార్త

గొర్రెల కాపరుల పై దాడిలో గాయపడిన బాధితులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ శుక్రవారం అక్కడికి వెళ్లి పరామర్శించారు. గతమూడురోజుల క్రితం బుక్కరాయసముద్రం మండలం సంజీవపురంలో గొర్రెలకాపరిపై దాడిజరగడంతో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కురుబ ఓబన్న, కురుబ ఓబులేసు చికిత్స తీసుకుంటుండగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ వారిని పరామర్శించి ఆరోగ్యవిషయాలు అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని నింపారు. సామకోటితోపాటు పామలరాజశేఖర్, నాగేష్,నీళ్లపాల రాజగోపాల్, శాంత కుమార్ తదితర కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా అవగాహన కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ హర్షలత

కళ్యాణదుర్గం టౌన్,జూన్ 19, ప్రభాత వార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలోని ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. హర్షలత మాట్లాడుతూ యోగా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు.యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ధ్యానం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలు, ధ్యాన ప్రక్రియలను ప్రదర్శించి సాధన చేయించారు. కార్యక్రమం ముగింపులో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్, రవిశంకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ సూర్యనాగిరెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ప్రభావతి, వ్యాయామ అధ్యాపకులు జయరామప్ప, అధ్యాపకులు డా. కేశవరావు, శేషయ్య, శ్యామ్, చాముండేశ్వరమ్మ, కవిత, మోనిక, రాధాకృష్ణ, చెంచుబాబు, గోపి, రుక్మిణి, లీలావతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయుల వినతి

రొళ్ల జూన్ 19 (ప్రభాత వార్త):



మాజీ ఎమ్మెల్సీ కు వినతి అందిస్తున్న ఉపాధ్యాయులు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైమ్ / గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని వినతులు అందించారు. ఈ మేరకు రొళ్ల మండలంలోని దొమ్మరహట్టి సమీపంలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం/గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికు, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు శ్రీనివాస్ మూర్తికి వినతుల అందించి వారి డిమాండ్లను వివరించారు. ప్రధాన సమస్యలు ఏళ్ల తరబడి తాత్కాలికంగా విధులు నిర్వర్తిస్తున్న తమను రెగ్యులర్ ఉపాధ్యాయులుగా గుర్తించి, జాబ్ సెక్యూరిటీ కల్పించాలని కోరారు.ప్రభుత్వం తరఫున చెల్లించే వేతనాలు,గౌరవ వేతనాలు ప్రతి నెలా ఒకటో తేదీన లేదా సకాలంలో విడుదలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విద్యాబోధన చేస్తున్నప్పుడు, తమకు కూడా మెరుగైన వేతనాలు అందించాలన్నారు.బయోమెట్రిక్ హాజరు సమస్యలు, సెలవులు మరియు ఇతర సర్వీస్ ఇబ్బందులను పరిష్కరించి, స్పష్టమైన సర్వీస్ రూల్స్ రూపొందించాలని విన్నవించారు.



బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులకు వినతి అందిస్తున్న ఉపాధ్యాయులు

## ఎల్నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు విత్తన గుళికీకరణపై అవగాహన కార్యక్రమం



విత్తన గుళికీకరణపై అవగాహన నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ జూన్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదిపల్లి గ్రామంలో రైతులు, అధికారులకు విత్తన గుళికీకరణపై మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, ప్రకృతి వ్యవసాయ విభాగం ఇన్చార్జి రఘు రైతులకు ఈ విధానాల ప్రయోజనాలను వివరించారు.విత్తనాలను బీజామృతం,బంకమట్టి,ఘన జీవామృతం,బూడిదతో శుద్ధి చేసి గుళికలుగా తయారు చేయడం ద్వారా మూడు నెలల వరకు భద్రంగా నిల్వ ఉంచవచ్చని, తగిన వర్షపాతం వచ్చిన వెంటనే మొలకెత్తే సామర్థం ఉంటుందని తెలిపారు. అలాగే ఎల్నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా బంజరు, కొండ ప్రాంతాలు, పోరంబోకు భూములను కూడా సాగులోకి తీసుకురావచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్వో కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో రామారావు, ఆర్ఐ నెలకోటప్ప, ఎఫ్పీఓ సిసి దేవరాజు, ఏఈఓ, ఆర్ఎస్కే, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ

పెనుకొండ జూన్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు పంపిణీ కార్యక్రమం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సూచనల మేరకు చేపట్టారు. శుక్రవారం పరిగి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండల టిడిపి నాయకులు వ్యవసాయ అధికారులు కలిసి విత్తన వేరుశనగ కాయలు పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి హనుమయ్య రాష్ట్ర లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్,మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, వెంకటరమణస్వామి(సోమప్ప ), సంజీవప్ప, మండల టిడిపి జనరల్ సెక్రెటరీ నాగరాజు , టిడిపి నాయకులు రామాంజనేయులు, గంగాధర్ నాగభూషణం నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

